## ముగ్గురు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల ముఠా అరెస్టు




50 లక్షల విలువగల 192 కిలోల గంజాయి స్వాధీనం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా


8 లో

సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 9 | జూన్ | 2024 | పేజీలు : 10



## గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు

# సర్వం సిద్ధం



కమిషనరేట్ పరిధిలో 76 సెంటర్లలో

35 వేల మంది అభ్యర్థులు హాజరు

ఒక నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

2 లో




# గులాబీలో నైరాశ్యం

రెండు సిట్టింగ్ స్థానాలు కోల్పోవడంతో శ్రేణులు డీలా...

స్థానిక సంస్థల ఎన్నికలపై ఆశలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 08, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల్లో గులాబి పార్టీ ప్రభావం నామ మాత్రంగా మారడంతో కారు పార్టీ కార్యకర్తలు తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కూల ఫలితాల తరువాత కేవలం ఆరు నెలల్లోనే వచ్చిన లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ ఓట్ల శాతం మరింత నష్టపోవడం ఆ పార్టీ శ్రేణులను కలవర పెడుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోవడం , తాజాగా లోక్ సభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా లోని రెండు సిట్టింగ్ స్థానాలను కోల్పోయి డీలా పడి కనిపిస్తోంది. రెండు లోక్ సభ స్థానాల్లో నూ ఎన్నికల ఫలితాల సందర్భంగా ఏ దశలోనూ ప్రభావం చూపించలేక వరంగల్ ఎంపి స్థానంలో మూడవ స్థానం , మహబూబాబాద్ లో రెండవ స్థానంలో నిలవడం పార్టీ నేతలు, శ్రేణుల్లో నైరాశ్యాన్ని నింపింది మిగతా 2లో..

## రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం

గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏనుగుల రాకేష్ రెడ్డి



2 లో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీలు

మహబూబాబాద్ ప్రతినిధి, జూన్8,మేజర్ న్యూస్ (సూర్య): ఢిల్లీలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఎంపీ లు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఖమ్మం ఎంపీ రఘు రామ్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్,నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి,రాజ్యసభ ఎంపీ ఎమ్ అనిల్ కుమార్ యాదవ్ లు ఉన్నారు.





## విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలి

-రైతులకు వానాకాలం పంటల పైన అవగాహన కల్పించాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

-వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

7 లో

# రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం

## గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి

### మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

### కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏనుగుల రాకేష్ రెడ్డి



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 08, మేజర్ న్యూస్: రాజకీయాల్లో గెలుపో టములు సహజమని ,గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల అనంతరం శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలిసి ఎర్రవల్లి లో ని వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ రాకేష్ రెడ్డిని అభినందించారు. పార్టీ ప్రతికూల వాతావరణంలో సైతం కాంగ్రెస్ పార్టీ కి చుక్కలు చూపించారని ఇదే స్ఫూర్తితో నిత్యం ప్రజల్లో ఉండాలని సూచించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని తెలిపారు.

# గులాబీలో నైరాశ్యం

మొదటి పేజీ తరువాయి..

## గతమెంతో ఘనం....

ఐదేళ్ల క్రితం ఉమ్మడి జిల్లాలోని బీఆర్ఎస్ హవా కొనసాగింది. రెండు లోక్ సభ స్థానాలను సొంతం చేసుకుని గులాబి పార్టీ ఒక దశలో తారస్థాయికి చేరింది. ఎమ్మెల్సీ స్థానాలు, ఉమ్మడి జిల్లాలోని జెడ్పి చైర్మన్, మున్సిపల్ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 ఎమ్మెల్యే నియోజకవర్గాలు ఉంటే 11 స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ములుగు నుంచి సీతక్క తప్పితే ఉమ్మడి జిల్లాలో ప్రతి పక్షమే లేకుండా పోయింది. కాగా 2023 ఎలక్షన్‌లో సీన్ రివర్స్ అయింది. బీఆర్ఎస్ స్థానంలో ఇప్పుడు కాంగ్రెస్ వచ్చిం ది. అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి హస్తం పార్టీ 10 స్థానాలు గెలిస్తే కారు రెండు స్థానాలకే పరిమితమమైంది. బీఆర్ఎస్ నుండి కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి లు గెలవగా కడియం సైతం కాంగ్రెస్ లో చేరడంతో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒకరే బీఆర్ఎస్ నుండి మిగిలారు.

## అసెంబ్లీ ఎన్నికల తరువాత మారిన సీన్....

2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ హవా కొనసాగింది. అయితే ఐదు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పడిన ఓట్లతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో భారీగా తేడా వచ్చింది. వరంగల్, మహబూబాబాద్ పార్లెమెంట్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం చేశారు. కేసీఆర్ రోడ్డుషో లు విజయవంతం కూడా అయిం ది. శ్రేణుల్లో జోష్ నిండుకుంది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోవడంతో ప్రజలు కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్నారని ఈ నేపథ్యం లో మంచి మెజార్టి వస్తుందని. మెజార్టి ఓట్లు వస్తాయని, మెజార్టి తో గెలిచే అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు భావించారు. కాని అం దరి అంచనాలు తలకిందులయ్యాయి. కాగా ఓటమి కి కారణాలపై పోస్టు మార్టం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 12 లక్షల పై చిలుకు ఓట్లు పోలయ్యాయి. ఇందులో సుమారు 6లక్ష 85వేల 897 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు రాగా 4లక్ష 43 వేల 910 ఓట్లు బీఆర్ఎస్‌కు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కి 2లక్షల 53 వేల 4 25 ఓట్లు అధికం గా పోలయ్యాయి. కాగా పార్లమెంట్ ఎన్నికల్లో సుమారు 11 లక్షల 480 ఓట్లు మాత్రమే పోల్ కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి సుమారు 6లక్షల 8 వేల 485 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితకు 2లక్షల 62 వేల 416 ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే అసెంబ్లీ ఎన్నికల కన్నా సుమారు 1 లక్ష 81 వేల 494 ఓట్లు బీఆర్ఎస్ పార్టికి తక్కువగా వచ్చాయి. అదేవిధం గా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో గెలుపు సంగతి అటుంచి కనీసం రెండో స్థానం లో కూడా లేకుండా పోయింది. అంతే కాదు డిపాజిట్ కూడా పోయిందలేకపోయారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలవకపోయినా ఉమ్మడి జిల్లాలో తమ పట్టు చెక్కు చెదరలేదని పార్టీ నేతలు భావించారు.

లోక్ సభ ఎన్నికల ప్రచారంలోపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌సైతం అసెంబ్లీ ఎన్నికల్లో పార్టిని గెలిపించనందుకు ప్రజలు ఇప్పుడు చింతిస్తున్నారని ప్రజలు తమ వెంట ఉన్నారని , ఎక్కువ లోక్ సభ సీట్లు సాధించడం ద్వారా ప్రతి పక్షాలకు తగిన బుద్ధి చెబుదామని పిలుపు నిచ్చారు. తాము చేసిన అభివృద్ధి పనులతో ప్రజలు గెలిపిస్తారని ఎక్కువ మంది ఎంపీల బలంతో ఢిల్లీ లోనూ సత్తా చూపుదామని ఉత్తేజ పరిచారు. పార్టీ అభ్యర్థుల ప్రచార సభ కు, కేసీఆర్ రోడ్ షో లకు హాజరైన ప్రజలను చూసి గెలుపు తమదేనని భావించారు. ఇంతలోనే అంత తేడా ఎందుకు వచ్చింది, అసలేం జరిగిందని అంత తేడా ఎందుకు వచ్చింది . అసలేం జరిగిందని బీఆర్ఎస్ నాయకులు ఆలోచనలో పడ్డారు. కాగా పార్టీనే నమ్ముకొని ఉన్న వారి పరిస్థితి ఎమిటనేది చర్చగా నాయ కుల్లో మారింది. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా నాయకులు పార్టిని బలోపేతం చేసి కార్యకర్త లకు భరోసా ఇస్తారా లేదా అనేది పార్టిలో ప్రశ్నగా మారింది.

# వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సీపీ అంబర్ కిషోర్ జా దంపతులు



స్టేషన్ ఘనపూర్, జూన్ 8,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్టపై గల శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వార కల్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ కమీషనర్ ఆఫ్ పోలీసు (ఐపీఎస్) అంబర్ కిషోర్ జా దంపతులు కుటుంబ సభ్యులుపాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణం ముడుపులు చెల్లించుకున్నారు. వివిధ గ్రామాల, పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించినారు.ఈ వేడుకలోఅన్నదాన కార్యక్రమాన్ని స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామానికి చెందినశ్రీ మిఠాయి వేముగంటి శ్రీనివాస్ సంగీత జరిపించారు. స్వామివారికి వెండి యజ్ఞోపవీతంను హైద రాబాద్ లోని బాలానగర్ కు చెందిన ముప్పిడి వెంకట్ రెడ్డి, సుచరిత లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణా ధికారి బి.లక్ష్మి ప్రసన్న , అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ , సౌ మిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సర్వం సిద్ధం

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 08, మేజర్ న్యూస్: గ్రూప్ -1 ప్రిలి మినరి పరీక్ష కు అధికారులు సర్వం సిద్దం చేశారు. జూన్ 9వ తేది ఆదివా రం (నేడు) నిర్వహిస్తున్న గ్రూప్ -1 ప్రిలిమినరి పరీక్షకు అధికారులు కట్టుది ట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 76 సెంటర్లలో 35 వేల మంది అభ్యర్థులు పరీక్ష కు హాజరవుతున్నట్లు అధికా రులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి అభ్యర్థుల ను పరీక్ష హా ల్లోకి అనుమతిస్తారు. 10 గంటల కు పరీక్ష కేంద్రాల గేటు లను మూసి వేస్తారు. 10 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యం అయిన ఎవరిని అనుమతించరు. బయో మెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకుంటారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా అభ్యర్థుల ను అధికారులు కోరారు.

### ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు...

పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరి కరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు. అభ్యర్థులు టిజీపిఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్ -1 ప్రిలిమ్స్ హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలి. హాల్ టికెట్ ను ఏ 4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని అధికారులు సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటో ను అతికించాలన్నారు.. డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యా సంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తి చేసి ఇన్విజిలేటర్ కు అందించాలని అధికారులు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరా దని అధికారులు సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులు మోహిందీ , తాత్కాలిక టాటూ లను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్‌ను బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటి కార్డును తప్పని సరిగా తమ వెంట తీసుకెళ్లాలని అధికారులు సూచించారు. పరీక్ష సమయ పాల న కు సూచికగా ప్రతి అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని అధికారులు తెలిపారు.





### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు...

పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి 144 సెక్షన్ అమ లులో ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఎవరైనా పోలీస్ అధికారుల అనుమతి లేకుండా సభలు సమావేశాలు, ర్యాలీ నిర్వహించడం నేరమని చెప్పారు. ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమిస్తే వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని సిపి హెచ్చరించారు.

# పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే

# 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేత



**పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలి**

**గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 14 కేంద్రాల్లో 3,697 మంది అభ్యర్థులు**

**గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల పర్యవేక్షించిన**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగాం జూన్ 8 మేజర్ న్యూస్ సూర్య : జనగాం జిల్లా కేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల,క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు.శనివారం ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, మెడికల్ కిట్, తదితరాల విషయాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తరగతి గదులను తనిఖీ చేసి, బెంచీలపై అతికించిన హాల్ టికెట్ ల నంబర్ లను అత్యంత జాగ్రత్తగా, సరైన విధంగా ఉండేలా సరిచూసుకోవాలని ఆదేశించారు. అలాగే బ్లాక్ బోర్డుపై అభ్యర్థుల సీటింగ్ వివరాలు, పరీక్ష కేంద్రాల ముందు సూచిక వివరాల వంటి అంశాలపై ఆరా తీశారు.(563) గ్రూప్-1 పోస్టులకు గాను జూన్ 9న ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు ఈ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మొత్తం 3 వేల 697 మంది అభ్యర్థులు 14 పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-1 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.అభ్యర్థులకు ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు చేశారు.**

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు.డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.

పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, ఉదయం 9 గంటల నుంచే పరీక్ష హాల్లోకి అనుమతిస్తామని, 9.30 గంటలకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభమవుతుందని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే (10 గంటలకు) గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు.ఈ పర్యవేక్షణలో ఆయన వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు పార్థివదేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళి



స్టేషన్ ఘనపూర్, జూన్ 8,మేజర్ న్యూస్(సూర్య): ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీ రావు మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురించేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.శనివారం ఆయన రామోజీ రావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అక్షర యోధుడు, పత్రికా రంగానికి నూతన ఒరవడిని సృష్టించిన గొప్ప మహానుభావుడు రామోజీ రావని అలాంటి వ్యక్తి ఇక మన మధ్య లేడు అనే విషయం చెప్పడానికే చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి స్వయంకృషితో ఎదిగిన గొప్ప దార్శినికుడని తెలిపారు. మీడియా రంగంలో, సినిమా రంగంలో ఆయన అందించిన సేవలు మరువలేనివని, ఆయనను కోల్పోవడం దేశానికి తీరని లోటని అన్నారు.



## మృగశిర కార్తీ రోజున చాపలు తినడం సాంప్రదాయం

వెంకటాపురం నూగూరు జూన్ 8 సూర్య మేజర్ న్యూస్: దంచికొట్టిన ఎండలతో అతలకు తలమైన ప్రజలకు శనివారం నుంచి కాస్త ఊరట కలుగనుంది. మృగశిర కార్తీతో వాతావరణ చల్లబడనుంది. 15రోజుల పాటు రోహిణి కార్తీలో ఎండలు దంచికొట్టాయి. మృగశిర రాకతో తొలకరి జల్లులు కురుస్తాయని ఆశిస్తున్నారు. మృగశిర కార్తీ రోజున చేపలను తినడం ప్రతీ ఒక్కరు సంప్రదాయంగా మారింది. దీంతో మార్కెట్లో చేపలకు గిరాకీ పెరుగనుంది. ఇప్పటికే చాపలు కిలో ధర రూ. 250 నుంచి రూ. 300 వరకు పలుకుతున్నాయి.



## ఏటూర్ నాగారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్‌గా గడ్డం రాజమౌళి



ఏటూరునాగారం. జూన్ 8 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున రేణుక ఎల్లమ్మ తల్లి గుడి ఆవరణంలో గౌడ సంఘం పెద్దలు కులస్థుల ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నూతన చైర్మన్ గడ్డం రాజమొగిలి,వైస్ చైర్మన్ సప్పిడి రామ్ నర్సయ్య, ప్రధానకార్యదర్శి గడ్డం వినయ్ కుమార్, కోశాధికారి తాళ్ళపల్లి మోహన్ గౌడ్,సహాయ కార్యదర్శి. గడ్డం ప్రసాద్, సాంస్కృతిక కార్యదర్శి:- ముంజ రాజేందర్ గౌడ్,కార్యవర్గ సభ్యులు గడ్డం సంతోష్ గౌడ్, మెర్గు రఘు గౌడ్ గడ్డం రవి,పంజల కృష్ణ గౌడ్ మోడెం చందు గౌడ్,గడ్డం సతీష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు కునూరి అశోక్ గౌడ్, మోడెంవెంకటస్వామి గౌడ్,బూర రాజయ్య గౌడ్,మోడొా రమేష్ గౌడ్,తాళ్ళపల్లి వెంకట స్వామి గౌడ్కునూరు వీరేశం గౌడ్కునురు రవి గౌడ్ ను ఏకగ్రీంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనగా ఎన్నుకోబడిన కమిటీ వెంటనే బాధ్యతలు స్వీకరించారు.

## మావోయిస్టులకు ప్రజలు సహకరించొద్దు ఎస్ఐ ఆర్ అశోక్



వెంకటాపురం నూగూరు జూన్ 8 సూర్య మేజర్ న్యూస్: మావోయిస్టుల వల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదని వెంకటాపురం మండలం ఎస్సై ఆర్ అశోక్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం కర్రీ వాని గుంపు గ్రామంలో గ్రామస్తులతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. మావోయిస్టులు అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా తమ గ్రామాల్లో అనుమానితులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా గ్రామంలోని తల్లిదండ్రులందరూ కూడా 6 నుండి 14 సంవత్సరాల వయసు గల వారి పిల్లలందరినీ తప్పకుండా అందుబాటులో ఉన్న పాఠశాలలో చేర్పించాలని తెలియజేయడమైనది మావోయిస్టులకు సహకారం ఇవ్వొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు సిఆర్ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

**మల్లన్నను గెలిపించిన గ్రాడ్యుయేట్స్ కు ధన్యవాదాలు**

**గోదాసి చిన్న (16వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు)**



గీసుగొండ జూన్ 8 మేజర్ న్యూస్ (సూర్య) : నల్గొండ -ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించడంతో 16వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గోదాసి చిన్న తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక,జర్నలిస్ట్,తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం వెనుక ఎంతో పట్టుదల,కృషి ఉందని పట్టభద్రులు మల్లన్నను గెలిపించాలనే లక్ష్యంతో పనిచేశారని అన్నారు.గత ప్రభుత్వం మల్లన్న మీద ఎన్నో కక్ష్య సాధింపు చర్యలు చేపట్టిన ధైర్యంతో ముందుకు వెళ్లాడని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలమేరకు తాము పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని,రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.

## అక్షర యోధునికి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళి



వాజేడు జూన్ 8 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వాజేడు మండలంలోని వాజేడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అక్షర యోధుడు రామోజీరావు కి ఘనంగా నివాళి అర్పించారు .ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దావూద్ మాట్లాడుతూ రామోజీరావు ఎంతోమందికి మార్గదర్శి అని ఈనాడు సంస్థలు చైర్మన్ గా ఉంటూ లక్షల మందికి నిరుద్యోగులకు యువకులకు ఉపాధి కనిపించారని ఆయన సేవలు ఎనలేనియని ఎంత చెప్పుకున్న తక్కువేనని ఆయన ఒక ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఆయన మృతి రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అని అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గారి నరసింహారావు కార్యదర్శి పసుపులేటి సతీష్ ఉపాధ్యక్షుడు వడ్లూరి వరప్రసాద్ ప్రెస్క్లబ్ సభ్యులు గార మల్లికార్జునరావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానుకోటలో మార్వాడీ ఐక్యత ర్యాలీ




మహబూబాబాద్, రూరల్, జూన్ 8,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మహేష్ నవమీ సందర్భంగా మార్వాడి యువమంచ్ మరియు సఖి మండలి ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక మహేశ్వరి భవన్ నుండి మార్వాడి ఇవ్వమంటు సభ్యులు సఖి మహిళా మణి సభ్యులు అందరూ కూడా సాంప్రదాయకరమైన దుస్తులు ధరించి నెహ్రూ సెంటర్ మీదుగా మహేష్ నామస్మరణ చేసుకుంటు దేవాలయం చేరుకుని వారు మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో మార్వాడీల ఆరాధ్య దైవం మహేష్ నవమి సందర్భంగా గత కొద్ది రోజుల నుండి వివిధ రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు అందులో భాగంగా క్రికెట్ నిర్వహించామని శనివారం శాడి వాకే ధన్ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో స్త్రీ యొక్క ప్రాముఖ్యత వారు తెలియజేశారు అలాగే ఆదివారం రోజున స్థానిక మహేశ్వరి భవన్లో మహేష్ నవమి సందర్భంగా పురస్కరించుకుని రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ర్యాలీలో ముఖ్య అతిధిగా మాజీ సర్పంచి సుధ అర్జున్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్వాది యువమంచ్ సభ్యులు




శివ రతన్ కాలంత్రి, శ్యామ్ సుందర్ లోయ, పుణ్ణం చంద్, సూర్యప్రకాష్ లోయ ,దాము జవార్, గోపాల్ మాలని, వేణు లోయ, పద్మ కలంత్రి, రాజ్ కుమారి లోయ, అరుణ జావార్, సునీత మల్పాని,ఆర్తి గిల్డ,మంగళ లోయ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు వీరన్న కుటుంబానికి న్యాయం చేయాలి

**మృతుని బంధువుల రాస్తారోకో**

కేసముద్రం, జూన్ 8 ,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామ శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుగులోత్ వీరన్న కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుని బంధువులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మృతుడు వీరన్న బంధువులు మాట్లాడుతూ...లారీ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగంతో వాహనాన్ని నడిపి వీరన్న,వెంకన్న ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా వీరన్న అక్కడికక్కడే మృతి చెందాడని ఆరోపించారు. వీరన్న మృతికి కారణమైన లారీ డ్రైవర్ పై చర్యలు తీసుకొని వీరన్న కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా



ఎస్ఐ ఎం.వంశీధర్ మాట్లాడుతూ.. మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడంతో ఆందోళన కారులు రాస్తారోకో విరమించారు.

# సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు కృషి చేస్తున్న రాజేందర్

**- ప్రజా సమస్యలపై దశాబ్దాలుగా రాజీలేని పోరాటం**

**- డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్**

**- దళిత సంఘాల ఆధ్వర్యంలో**

**చుంచు రాజేందర్ కు ఘన సన్మానం**

ఆత్మకూర్ జూన్ 08,( సూర్య న్యూస్): దశాబ్దాలుగా మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ పూలే మొదలు మహనీయుల బాటలో పయనిస్తూ నిరంతరం ప్రజా సమస్యల కోసం పాటుపడుతున్న దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ ప్రజల మనిషిగా చరిత్రలో నిలిచిపోతాడని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ అన్నారు. ఇటీవల డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చుంచు రాజేందర్ ఎన్నికైన సందర్భంగా శనివారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట,నాగయ్య పల్లి గ్రామాలలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయనతోపాటు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సిలివేరు బిక్షపతిని ఘనంగా సన్మానించారు. అనంతరం మాదాసి సురేష్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలపై అలుపెరుగని పోరు సాగిస్తూ,అనేక ప్రజా ఉద్యమాల్లో భాగస్వామిగా నిలుస్తూ, దళిత,పీడిత, అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ,వారి సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా,వారికి రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ అంతిమ లక్ష్యంగా తన జీవితాన్ని త్యాగం చేసి చుంచు రాజేందర్ పోరాటం చేస్తున్నారని కొనియాడారు. చుంచు రాజేందర్ మాట్లాడుతూ తన గొంతులో



ఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, వివిధ దళిత ప్రజాసంఘాల నాయకులు సిలువేరు రమేష్, సారా మల్లయ్య, సిలువేరు సమ్మయ్య, బెల్లంపల్లి మొండయ్య, గిన్నారపు మైబు, మాదాసి కిరణ్, గిన్నారపు ప్రసంగి,మాదాసి కిషోర్, మాదాసి కట్టమల్లు, మాదాసి కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీని,ఎమ్మెల్యేను కలిసిన ఐఎన్‌టీ యుసి నాయకులు

స్టేషన్ ఘనపూర్, జూన్ 8,మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన కడియం కావ్యను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం ఐఎన్ టీయుసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇ. శ్రీధర్ ,రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నీలం.ఐలేష్ ,కంపెనీ అధ్యక్షులు పి. మహేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సదయ్య, ఓదేలు జనగాం జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేందర్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్ డివిజన్ కార్యదర్శి బి. రాజకుమారులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు ఎంపీని ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్‌కు మెజార్టీ స్థానాలు రావడం శుభ పరిణామం

### వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి



చెన్నారావుపేట జూన్ 8 (సూర్య మేజర్ న్యూస్): రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ కు మెజార్టీ స్థానాలు రావడం శుభ పరిణామమని వరంగల్ జిల్లా కాంగ్రెస్‌కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలతో పాటు రాష్ట్రంలో 8 లోకసభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో మహబూబాబాద్ ఎంపీగా కాంగ్రెస్ నుండి పోరిక బలరాం నాయక్ గెలవడం చాలా శుభ పరిణామం అని కొనియాడారు. భారతదేశంలో ఇండియా కూటమి విజయం సాధించిందని అన్నారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు అని 2024 ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ రాలేదని ఆయన అన్నారు. దేశ ప్రజలు నరేంద్ర మోడిని చాలావరకు వ్యతిరేకించారన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమయంలో భారతీయ జనతా పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించిన కూడా నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ప్రధానంగా రాహుల్ గాంధీ పోటీ చేసిన రెండు స్థానాల్లో ఆయన గెలిచారని రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జూడో యాత్ర తోనే కాంగ్రెస్ కు ప్రజాధరణ వచ్చిందన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి వెంకన్న



కేసముద్రం, జూన్ 8 ,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న శనివారం కేసముద్రం టౌన్ లోని పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా ఆయా షాపుల లోని విత్తన రిజిస్టర్లు,స్టాక్ బుక్కులు, స్టాక్ బోర్డులు, కంపెనీ పీసీలు, గోడౌన్లో స్టాకు నిలువలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ... ప్రతి డీలరు విధిగా ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్,స్టాక్ బోర్డులు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా డీలర్లు అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి డీలరు విధిగా రైతుల వారి స్టాక్ రిజిస్టర్ మెయింటెన్ చేయాలని,ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న విత్తన షాపుల యజమానులకు సూచించారు.

# ప్రైయివేటు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

### ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ఓనపాకల రవీందర్




టేకుమట్ల జూన్ 08 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థినీ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి గుణాత్మక విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమవుతుందని, అందుకే ప్రైయి వేట్ పాఠశాలల వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని ఎంపీపీ ఎస్ రామకృష్ణాపూర్ ( టి ) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓనపాకల రవీందర్ అన్నారు.శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రామకృష్ణాపూర్ (టి) గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు స్మార్ట్ టీవీలో విద్యాబోధన, ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నం భోజనం అందిస్తూ సకల సౌకర్యాలు విద్యాబోధన చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు ఓనపాకల రవీందర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో అడ్మిషన్లు చేయించుటకు తల్లిదండ్రులు ముందుకు రావాలని ఎంపీపీ ఎస్ రామకృష్ణాపూర్ (టి ) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓనపాకల రవీందర్ కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పెసరు చిరంజీవి పాల్గొన్నారు.

# బాగిర్తిపేట గ్రామంలో గడపగడపకు బడిబాట ప్రచారం

### రేవూరి అనిత రెడ్డి



భూపాలపల్లి రూరల్ జూన్ 08,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం బాగిర్తిపేట గ్రామంలో విజయవం తంగా కొనసాగుతుందని బాగిర్తిపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవూరి అనిత రెడ్డి అన్నారు. ఉన్నత పాఠశాల ప్రధాన బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల ,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సమిష్టిగా గ్రామంలో ప్రతి కడప కడపకు తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని , ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల గురించి ఉపాధ్యాయులు చెప్పే విజ్ఞానం గురించి తెలియజేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నిలయాలని గత సంవత్సరం పాఠశాలలో చదివిన విద్యార్థినికి బాసర ట్రిబుల్ ఐటీలో సీట్ రావడం , విద్యార్థులను రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో క్రీడా పోటీలకు పంపిస్తున్నామని తెలియజేశారు. పాఠశాల ప్రాంగణంలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఈ సౌకర్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులందరూ వినియోగించుకోగలరని ప్రభుత్వ బడి తల్లి ఒడి లాంటిదని సందేశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,కొండ శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి ,వేల్పుల రాజు, వనపాకల రాజయ్య ,సంపతి, భాగ్యలక్ష్మి ,అబ్బోజు అనురాధ, సుధామల్ల ,మురళి ,సూదం సాంబమూర్తి, సనత్ కుమార్, గుండా రమేష్ చెన్న సరిత బండి చంద్రమౌళి రఘు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు అధిక మెజార్టీ అందించిన పట్టభద్రుల ఓటర్లకు కృతజ్ఞతలు

### చెన్నారావుపేట కాంగ్రెస్ మండల యువ నాయకులు మంద నరేష్



చెన్నారావుపేట జూన్ 8 (సూర్య మేజర్ న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు అధిక మెజార్టీ అందించిన పట్టభద్రుల ఓటర్లకు చెన్నారావుపేట కాంగ్రెస్ మండల యువ నాయకులు మంద నరేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు నర్సంపేట నియోజకవర్గం నుండి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో అధిక మెజార్టీ ఇచ్చిన పట్టభద్రుల ఓటరు మహాశయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పైన ఉన్న నమ్మకంతో విశ్వాసంతో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేసిన అన్నివర్గాల ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మెపా నాయకులు



చెన్నారావుపేట జూన్ 8 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన తాడెం.దేవేందర్ మెపా జిల్లా కమిటీలో సభ్యులుగా ఉన్నారు. అతని అన్న తాడెం రాజు ఇటీవల అనారోగ్య కారణాల వలన మృతి చెందడం జరిగింది.రాజు భార్య సుమలత ను వారి కుమారుడు వర్శిత్, కుమార్తె భార్గవి లను మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది. అలాగే మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు మెపా ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ముదిరాజ్ లు అధైర్య పడవద్దని రాజు పిల్లలు బాగా చదువుకోవాలని అందుకు మెపా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల క్రిష్ణ, ముత్యాల రాజేష్, కుటుంబ సభ్యులు తాడెం ఉపేందర్, తాడెం కొమురయ్యలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కాటారం మాజీ జెడ్పిటిసి మృతి



కాటారం, జూన్ 08, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గారే పల్లి గ్రామంలో బిజెపి పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు దుర్గం మల్లయ్య (65) అనారోగ్యంతో శనివారం మరణించారు. రాజకీయంగా మంచి పేరు కలిగి ఉన్న దుర్గం మల్లయ్య మృతి చెందడం పట్ల వివిధ పార్టీలకు చెందిన నాయకులు అభిమానులు సంతాపం తెలిపారు. ఆయన మృతి బిజెపి పార్టీకి తీరం నష్టం వాటిల్లిందని నాయకులు అన్నారు.

# మృగశిర కార్తెతో... చేపలకు భలే గిరాకీ...!



## ఎగబడి మరీ కొనుగోలు చేసిన జనం

చెన్నారావుపేట జూన్ 8 (సూర్య మేజర్ న్యూస్): మృగశిర కార్తెతో చేపలకు భలే గిరాకీ పెరిగింది. శనివారం మృగశిర కార్తె కావడంతో చెన్నారావుపేటలోని కోపాకుల, జల్లి, లింగగిరి, పాపయ్యపేట, మగ్దుంపురం, ఉప్పరపల్లి, కోనాపురం, అమీనాబాద్, భోజేర్వు తదితర గ్రామాలలోని ఉర చెరువుల వద్ద మత్స్యకారులు చేపలను పట్టి అమ్మకాలను చేపట్టారు. కిలో చేపలను రూ. 150 నుండి రూ. 200 వరకు అమ్మకాలను చేపట్టగా అయినా గ్రామాలలోని ప్రజలు మృగశిర కార్తె కావడంతో మృగశిర కార్తె రోజు చేపలు తప్పకుండా తినాలని ఎగబడి మరీ చేపలను కొనుగోలు చేసి ఇళ్లలోకి తీసుకువెళ్లి వండుకుతిన్నారు. దీంతో మార్కెట్లలో, గ్రామాలలోని చెరువుల వద్ద మృగశిర కార్తె సందడి వాతావరణం కనిపించింది.







## పట్టభద్రులకు కృతజ్ఞతలు

### టి.పి.సి సి స్టేట్ ప్రచార కోఆర్డినేటర్ గాదే దయాకర్



గీసుగొండ జూన్ 8 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్- ఖమ్మం- నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించినందుకు టి.పి.సి సి స్టేట్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదే దయాకర్ పట్టభ ద్రుల ఓటర్లకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం పనిచేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతాడానే నమ్మకంతోనే యువత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు అమూల్యమైన 1వ ప్రాధాన్యత ఓటు,2వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించారని అన్నారు. రానున్న రోజుల్లో యువతకు కాంగ్రెస్ పార్టీ ఉద్యోగాలు కల్పిస్తుందని, ఇప్పటికే పలు రకాల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసిందని,త్వరలో ఉద్యోగాల భర్తీ ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నకు ప్రొపెసర్ గాదె దయాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### డిఇఓ రామారావు

కురవి జూన్ 8 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని డి ఇఓ రామారావు అన్నారు.శనివారం కురవి మండలం మోదుగులగూడెం జెడ్పీ హెచ్ ఎస్ లో బడి బాట కార్యక్రమంలో భాగంగా విధ్యార్థుల తల్లితండ్రులతో గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి రామారావు మాట్లాడుతూ తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు.ఉచిత ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, డిజిటల్ తరగతులు ,మద్యాహ్న భోజనం, తదితర సదుపాయాలను వారికి వివరించారు.ప్రభుత్వం అందించే ఉచితబస్ సదుపాయాన్ని ఉపయోగించు కున్నట్లుగానే, ఉచిత విద్యను కూడఉపయోగించు కుంటామని తల్లితండ్రులు తెలుపగా వారిని డి ఇఓ రామారావు వారిని అభినందించారు. 2023-2024 విద్యాసంవత్సరంలో ఎస్ ఎస్ సి.ఉత్తర్ణతలో జిల్లా 22 వ స్థానం నుండి 12 వ స్థానాన్ని చేరుకుందని, 63శాతం విద్యార్థిని , విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్ డి ఎమ్ కార్మికులను కాశీలోని అన్న పూర్ణ మాతలతో పోల్చుతూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ఎమ్ సత్యనారాయణచారి, అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్లుకొత్తశారద, కందిపాటిరేణుక, ఉపాద్యాయ బృందం, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థుల తల్లితండ్రుల డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి




చిట్యాల, జూన్ 8 మేజర్ న్యూస్: బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు గోవింద సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి పిల్లల్ని బడిలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు గురుకులాలలో సీట్ల సాధించారని వారిని అభినందిస్తూ పాఠశాలలో జరిగే విద్యాబోధన గురించి వివరించారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద పాఠశాల ఎంపిక అయినందున మౌలిక సదుపాయాలు సమకూర్చి ప్రైవేట్ పాఠశాల దీటుగా విద్యార్థులకు విద్యాబోధన చేయడం జరుగుతుంద న్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంచిక భగవాన్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు సౌజన్య, అంగన్ వాడి కార్యకర్త శారద పాల్గొన్నారు.

## బడిబాటలో ఉపాధ్యాయుల ఇంటింటి సందర్శన

నెక్కొండ జూన్ 8 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం తలపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరుతున్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ,తగిన వసతులు, నాణ్యమైన గుణాత్మక విద్య ప్రభుత్వ






పాఠశాలల్లోనే అందుతుందని అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పారితోషికాలు అదనపు సౌకర్యాలను వివరించే నమోదు పెంపునకు కృషి చేస్తున్నారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల అపనరావుపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం శనివారం తమ ఆవాసాల పరిధిలోని విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగారావు, రవీందర్, జాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలి



**-రైతులకు వానాకాలం పంటల పైన అవగాహన కల్పించాలి**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**-వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం**

మహబూబాబాద్ ప్రతినిధి, జూన్8,మేజర్ న్యూస్(సూర్య): నాణ్యమైనవిత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువుల కొరత లేకుండా చూడాలని నిబంధనల మేరకు జిల్లాలో వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయి ఏఈఓ లు రైతులకు వానాకాలం పంటల పైన అవగాహన కల్పించాలని అన్నారు. వ్యవసాయశాఖ అధికారులతో విత్తనాలు మరియు ఎరువులపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశము నిర్వహించినారు. జిల్లాలోని ప్రతి విత్తన దుకాణాలను క్షుణంగా తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వానకాలానికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన పడవద్దు అని ఏదైనా సమస్య ఉన్నట్లయితే వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లా లో ఏర్పాటు చేసిన టాస్క్ పోర్స్ టీములు (వ్యవసాయాఖ అధికారి, పోలీసు అధికారి, రెవెన్యూ అధికారులు టీమ్ గా ఏర్పాటు చేసి విత్తనాల దుకాణాలను తరచుగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లాలో ఉన్న డీలర్లు వారి నియమ నిబంధనలు పాటిస్తూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులను విక్రయించాలని, నిబంధనలు పాటించని విత్తన డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నకిలి విత్తనాల పై నిఘాపెట్టి, ఎవరైన నకిలి విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై విత్తన చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. వానాకాలం సీజనకు సరిపడ విత్తనాలు మరియు ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు.విత్తన సరఫరా ఎక్కడ ఇబ్బంది లేకుండా సక్రమముగా జరిగేటట్లు చూసుకొవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ మరియు వివిధ మండలాల వ్యవసాయ శాఖ ఏ ఇ ఓ లు పాల్గొన్నారు.



## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన సోమనపల్లి తాజా మాజీ సర్పంచ్

**ఉద్దమారి మహేష్ యాదవ్**

టేకుమట్ల జూన్ 08 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సోమనపల్లి తాజా మాజీ సర్పంచ్ ఉద్ద మారి మహేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల పైన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో నిర్వహించినటువంటి సమీక్ష సమావేశం తర్వాత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను కలిసి వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల సరళిని చర్చించుకున్నట్లు సోమనపల్లి తాజామాజీ సర్పంచ్ ఉద్ద మారి మహేష్ యాదవ్ తెలిపారు

## తీన్మార్ మల్లన్న గెలుపు... పట్టభద్రుల జీవితాలకు మలుపు...!

**చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్**



చెన్నారావుపేట జూన్ 8 (సూర్య మేజర్ న్యూస్): తీన్మార్ మల్లన్న గెలుపు.. పట్టభద్రుల జీవితాలకు మలుపు లాంటిదని చెన్నారావుపేట కాం గ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాటా డారు. వరంగల్, నల్గొం డ, ఖమ్మం జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నకు ఆశీర్వాదం అందించిన పట్టభద్రులు, మేధావులు, ఉపాధ్యాయులు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మండల కాంగ్రెస్ పక్షాన ప్రతీ ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి మొదటి రౌండ్ నుండి ఆధిక్యం సాధించడంలో కీలకమైన ప్రతి ఒక్కరికి అలాగే ఆయన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజ చైతన్యానికి ప్రజాకళాకారులుకృషి చేయాలి

**-ప్రజానాట్యమండలి రాష్ట్ర రాజకీయ విధ్యావిభాగం భాద్యులు మిరియం వెంకటేశ్వర్లు**




కురవి జూన్ 8, మేజర్ న్యూస్ (సూర్య): సమాజ చైతన్యానికి ప్రజా కళాకారులు కృషి చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర రాజకీయ విధ్యావిభాగం భాద్యులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం కురవి మండలం తట్టుపల్లిగ్రామంలో రాష్ట్ర ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణాతరగతులలో భాగంగా రెండోరోజు రాజకీయ విధ్యా విభాగం భాద్యులు మిరియం వెంకటేశ్వర్లు శాస్త్రీయ ఆలోచన అనే అంశాన్ని భోధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధికి తోడ్పడేది కేవలం శాస్త్రీయ ఆలోచనలేనని ఆయన అన్నారు.శాస్త్రీయ ఆలోచనలను దారి మళ్ళించి మూఢత్వ శక్తులు సమాజం మీద ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు. తిరోగమన శక్తులను తిప్పి కొట్టాలంటే శాస్త్రీయ ఆలోచన ఒక్కటే మార్గమని ఆయన సూచించారు.అనేక జాతుల సమ్మిళితం గా వందల భాషలు, వేల కులాలు, అనేక మతాలు విలసిల్లుతున్న భారతదేశాన్ని ఒకే జాతి,కులం ,భాష మాత్రమే ఉండాలనే కొన్ని రాజకీయ శక్తులు మూఢత్వ ఆలోచనలను ప్రజల మీద రుద్దే యత్నం చేయడం దుర్మార్గమైన చర్యని దీనిని ప్రజలు చైతన్యమై తిప్పి కొడతారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు వేముల ఆనంద్, కట్ట నరసింహ ఉపాధ్యక్షులు నాగభూషణం , సహాయ కార్యదర్శి వినోద్ కుమార్ సదానంద్ ,ముత్యాలు జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు సైదులు,రామకృష్ణ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను ఉప్పలయ్య మర్స వెంకన్న హరిత ఎల్లమ్మ నూనె శ్రీనుతదితరులు పాల్గొన్నారు.



## ఊరు ఊరంతా... వలపన్నారు...!



చెన్నారావుపేట జూన్ 8 (సూర్య మేజర్ న్యూస్): ఊరు ఊరంతా కలిసి వలపన్నారు. శనివారం మృగశిర కార్తె కావడంతో మండలంలోని అమీనాబాద్ గ్రామ శివారులోని ఊర చెరువులో చేపలు పట్టుకోవాలని గ్రామ పంచాయతీ వారు అనుమతి ఇవ్వడంతో గ్రామస్తులు, చుట్టు ప్రక్కల తండాల ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి వలల సహాయంతో ఉర చెరువులోకి దిగి చేపలను పట్టారు. దీంతో అమీనాబాద్ గ్రామంలోని ఉర చెరువు వద్ద మృగశిర కార్తె చేపల సందడి వాతావరణం కనిపించింది. ఊరంతా కలిసి చేపలు పడుతున్న దృశ్యాలను 'సూర్య మేజర్ న్యూస్' క్లిక్ మనిపించింది.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి



కన్నాయిగూడెం, మే08(మేజర్ న్యూస్ సూర్య ): విద్యుత్ షాక్ తగిలి 3పాడి గేదెలు మృతి చెందిన ఘటన కన్నాయిగూడెం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గూర్రేవుల గ్రామానికి చెందిన మఠం సాంబశివరావుకు చెందిన 2గేదెలు, పూజారి దామోదర్ కు చెందిన 1పాడి గేదె విద్యుత్ షాక్ కు గుర్రై మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తమ పాడి గేదెలు మృతి చెందాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు






# రాజీయే రాజా మార్గం

**రాజీపడి కేసులు పరిష్కారం చేసుకోవడం వల్ల స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుంది**

**భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కునూరు సురేష్ కుమార్**



భూపాలపల్లి రూరల్, జూన్ 08 : రాజీయే రాజ మార్గమ ని, పెద్ద మనసు చేసుకుని క్షమించి రాజీ పడి కేసులు పరిష్కారం చేసుకోవడం ద్వారా వేగం గా కేసులు కొట్టి వేయబడి స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందని భూపా లపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కునూరు సురేష్ కుమార్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్‌లో పాల్గొన్న సురేష్ కుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కోర్టులలో అనేక సంవత్సరాలుగా పేరుకు పోయిన కేసులు పరిష్కారం కావడమే కాకుండా పని భారం తగ్గిపోతుందన్నారు. బార్ అసోసియేషన్ తరపున న్యాయ వాదులంతా సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సినియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాంచందర్ రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, బార్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి బల్లా మహేందర్, న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సర్వం సిద్ధం

**10 దాటితే నో ఎంట్రీ**

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



భూపాలపల్లి రూరల్ జూన్ 08,మేజర్ న్యూస్ సూర్య : నేడు నిర్వహించ నున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలో బయోమెట్రిక్ హాజరు ఇవ్వాలని ఆయన సూచించారు. పరీక్ష నిర్వహణకు జిల్లాలో 17 కేంద్రాలు ఏర్పాటు చేశామని 4473 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాయనున్నారని తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష ఉంటుందని,9 గంటల నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. 10 దాటితే అభ్యర్థులకు నో ఎంట్రీ అని, ప్రధాన గేట్లు మూసివేస్తారని తెలిపారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా భద్రతాపరంగా అన్ని ఇతర శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టిస్, మాస్ కాపీయింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు. బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రెస్ క్లబ్‌లో రామోజీరావుకు ఘన నివాళులు

హనుమకొండ , జూన్ 8, మేజర్ న్యూస్: ఈనాడు, ఈటీవి మీడియా సంస్థల అధినేత రామోజీరావు కు వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్ర పటానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, మీడియా మిత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అద్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, నాయకులు గోకారపు శ్యామ్,విష్ణు వర్దన్ ,వలిశెట్టి సుధాకర్ , ప్రశాంత్ తో పాటు ఈనాడు,ఈటీవి పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల ముఠా అరెస్టు

**50 లక్షల విలువగల 192 కిలోల గంజాయి స్వాధీనం**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

హనుమకొండ /దామెర: భారీ స్థాయిలో స్మగ్లింగ్కు పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను శనివారం టాస్క్ఫోర్స్, దామెర పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. వీరి నుండి సుమారు 50 లక్షల విలువ గల 192 కిలోల గంజాయి తో పాటు ఒక కారు మూడు సెల్ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో గజ్జి సహదేవ్ గోరికొత్తపల్లి, భూపాల్పల్లి జిల్లా ప్రస్తుతం పెగడపల్లి డబ్బాలు వద్ద ఉంటున్నాడని రెండో వ్యక్తి జై యోగేశ్వర్ సోమన్మెర్, ఆహ్మద్నగర్, షిరిడీ, మహారాష్ట్ర అని, మూడో వ్యక్తి సోమనదత్ రాందాస్ కాలాటి బీడ్ జిల్లా మహారాష్ట్ర కు చెందినవారు కాగా ప్రస్తుతం మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని సిపి తెలిపారు. అరెస్టు కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు గజ్జి సహదేవ్ కారుడ్రైవర్ గా జీవనం కోనసాగిస్తుండగా ఇదే నిందితుడికి మిగితా నిందితులతో పరిచయం అయినట్లు తెలిపారు. ఈ పరిచయం కాస్త స్నేహంగా మారిందని వీరందరు సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా గత కొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్లోని చింతూరు మండలం, తునగొండ గ్రామ పరిసరాల నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు రహస్యంగా తరలించి ఎక్కువ ధరకు విక్రయించేవారని తెలిపారు. ఇదే తరహాలో గజ్జి సహాదేవ్ మిగితా నిందితులతో కలిసి తునుగొండలో 192 కిలోల గంజాయిని కోనుగోలు చేసి దానిని రెండు కిలోల చొప్పున 96 ప్యాకెట్ల లో గంజాయిని ప్యాక్ చేసి కారులో ఎవరికి అనుమానం రాకుండా భద్రపర్చి, చింతూరు నుండి ఏటూరునాగారం, ములుగు మీదుగా మహారాష్ట్రకు నిందితులు కారులో గంజాయిని తరలిస్తున్నట్లు తెలిపారు. పోలీసులకు అందిన పక్కా సమచారం తో శనివారం ఉదయం టాస్క్ ఫోర్స్ , దామెర పోలీసులు తమ పరిధిలో శ్రీహర్ష స్కూల్ ప్రాంతంలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను గుర్తించిన నిందితులు కారులో తప్పించుకుని పారిపోయే క్రమంలో వాహన తనీఖీలు నిర్వహిస్తున్న పోలీసులు అప్రమత్తమై నిందితుల కారును అడ్డగించి కారును తనిఖీ చేయగా కారులో గంజాయి ప్యాకెట్లను గుర్తించిన పోలీసులు కారులో ప్రయాణిస్తున్న నిందితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో గజ్జి సహదేవ్పై గతంలో హనుమకొండ, ఏనుకూరు, పరకాల పోలీస్ స్టేషన్లలో గంజాయి స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుబడ్డ కేసులు నమోదయినట్లు పేర్కొన్నారు. ముఠా సభ్యులను అరెస్టు , గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ఫోర్స్ ఏసిపి మధుసూదన్, ఇన్స్పెక్టర్లు సార్ల రాజు, ఎస్.రవికుమార్, ఎస్.ఐలు నిస్సార్పాషా, శరత్కుమార్, దామెర ఎస్.ఐ అశోక్, ఏ.ఏ.ఓ సల్మాన్ పాషా, టాస్క్ఫోర్స్ హెడ్కానిస్టేబుళ్ళు అశోక్, కృష్ణ, కానిస్టేబుళ్లు సురేష్, శ్రీనివాస్, అంజయ్య, విజయ్కుమార్, శ్రీనివాస్, అఫ్జల్ఖాన్, సతీష్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.






# గాంధీనగర్లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



భీమదేవరపల్లి జూన్ 8 మేజర్ న్యూస్ : భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కై ఛలో గాంధీనగర్ (మాణిక్య పూర్ )భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు హాజరుకానున్నారు వక్తలుగా ప్రొఫెసర్ కాసిం రేంజర్ల రాజేష్ అతిధులుగా సిరిసిల్ల రాజయ్య ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, అద్దంకి దయాకర్ టీపీసీసీ అధికార ప్రతినిధి ,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య విగ్ర ఆవిష్కరణకు రావడం జరుగుతున్నదని ప్రొఫెసర్ వీరన్న నాయక్ తెలిపారు. ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ గారు భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాలలో అమెరికా దేశంలో అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈనెల జూన్ 23 వ తేదీన ఉదయం11 గంటలకు భీమదేవరపల్లి మండలం హనుమకొండ జిల్లా గాంధీనగర్ (మాణిక్యాపూర్) గ్రామంలో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ జరుగుతున్నది ఈ కార్యక్రమానికి మేధావులు, కళాకారులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, పార్టీలకు అతీత మహిళా సంఘాలు కుల సంఘాలు, కార్మికులు కర్షకులు అందరూ పార్టీలకతీతంగా విగ్రహ ఆవిష్కరణ విచ్చేసి సభను విజయవంతం చేయాలని మాణిక్య పూర్ అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి ఐలయ్య గారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వీరన్న నాయక్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, గాంధీ నగర్ మాజీ సర్పంచ్ తులసమ్మ - రాజయ్య, మాణిక్యపూర్ మాజీ సర్పంచ్ వేల్పుల రవి,అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు తాళ్లపేల్లి అశోక్ ,తాళ్లపెల్లి జగన్,వేముల జగదీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.




## రైతులను అభివృద్ధి చేయడమే లక్ష్యం

### తక్కువ వడ్డీ రేట్లకే రుణాలు

### మొగిలిచర్ల పి.ఎ.సి.ఎస్ చైర్మెన్ దొంగల రమేష్ , డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ ఉదయశ్రీ

గీసుగొండ జూన్8 మేజర్ న్యూస్ (సూర్య): పి ఎ సి ఎస్ మొగిలిచర్ల ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్,డిసిసిబి డైరెక్టర్ దొంగల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిసిసిబి బ్యాంకు మొగిలిచర్ల శాఖ మేనేజర్ ఉదయశ్రీ హాజరైనారు.సమావేశంలో బ్యాంక్ మేనేజర్ ఉదయశ్రీ , సొసైటీ డైరెక్టర్ దొంగల రమేష్ మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమని, తక్కువ వడ్డీ రేట్లకే రుణాలు అందిస్తామని తెలిపారు. డిపాజిట్లు చేయడంలో రైతులు ముందుకు రావాలని వారు సూచించారు.అనంతరం వివిధ రకాల సేవలు,రుణమాఫీ, నూతనంగా ఏర్పాటు చేసిన మొగిలిచర్ల డిసిసిబి బ్యాంకు శాఖ అభివృద్ధి,ఇతర సేవలపై చర్చించారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందుల శ్రీనివాస్ రెడ్డి , బ్యాంకు ఫీల్ ఆఫీసర్ హర్షిత్,డైరెక్టర్లు లెంకలపల్లి స్వామి,లాదెళ్ల అశోక్ ,లాదెళ్ల భాగ్యమ్మ, స్వామి,పోషాల కిషన్,వనపర్తి కట్ట స్వామి,బిల్లా రవి,వనపర్తి రాజు,జనగాం శ్రీనివాస్ ,కందుల సునీత ,అచ్చా కల్పన, సీఈఓ సమ్మయ్య,స్టాఫ్ అసిస్టెంట్లు రాకేష్,సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ రావు మరణం

### తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు

చిట్యాల జూన్ 8 మేజర్ న్యూస్: మీడియా దిగ్గజం, ఈనాడు గ్రూప్స్ అధిపతి చెరుకూరి రామోజీ రావు మరణం యావత్తు మీడియా, చలన చిత్ర రంగానికి తీరని లోటని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, పారిశ్రామిక రంగం లో తన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న అక్షర సూరీడు రామోజీ రావు మీడియా రంగం కు వన్నె తెచ్చిన ఘనత వారిదే అన్నారు. ఈనాడు పత్రిక, ఈనాడు చానల్, రామోజీ ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేసి భారతీయ మీడియాలో కొత్త ప్రమాణాలు నెలకొల్పారని అన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన వారి మృతి దేశ ప్రజానీకానికి, ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజానీకానికి తీరని లోటుని, నమ్మిన సిద్ధాంతం కు కట్టు బడిన వ్యక్తి వారే అన్నారు. పద్మ విభూషణ్ లాంటి గొప్ప పురస్కారం అందుకోవడం గర్వించ దగ్గ విషయం అన్నారు. వారికి భారత రత్న అవార్డు ప్రకటించాలని కోరారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# నీట్ ఫలితాలను రద్దు చేయాలి

### నీట్ పరీక్ష నిష్పక్షపాతంగా మరల నిర్వహించాలి

### ఎన్టిఏను రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ డిమాండ్

భూపాలపల్లి రూరల్ జూన్ 08,మేజర్ న్యూస్ సూర్య :నీట్ యూజీ 2024 పరీక్షలో 67 మంది విద్యార్థులు ఆలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించడంపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ మాట్లాడుతూ నీట్ పరీక్షలో మొత్తం 180 పశ్నలు ఉంటాయని ఒక్కో సరైన సమాధానానికి 4 మార్కులు వస్తాయని అన్ని సరైన సమాధానాలు రాసిన విద్యార్థికి 720 మార్కులు, కేవలం ఒకే తప్పు సమాధానం రాసిన విద్యార్థికి 715 మార్కులు రావాలి. అంతేతప్ప 715కు 720కి మధ్య మార్కులు వచ్చే ఛాన్స్ లేదని కానీ కొందరు విద్యార్థులకు 718, 719 మార్కులు కూడా రావడంతో పరీక్షల్లో అక్రమాలు జరుగాయని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దీనికి తోడుగా ఈనెల 14న ప్రకటించాల్సిన నీట్ పరీక్ష ఫలితాలు ఎలాంటి ప్రకటనలు లేకుండా ప్రభుత్వం నీట్ ఫలితాలను విడుదల చేయడం పై దేశవ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. దీనికి కారణమైన (ఎన్టిఏ )నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకే సెంటర్ నుండి వరుసగా రోల్ నెంబర్లు ఉన్న విద్యార్థులు ఒకే మార్కులను పొందారని ఫిర్యాదులు ఉన్నాయని . ఈ ఫలితాలను బట్టి అభ్యర్థులు ఇక నుండి ర్యాంకులు వచ్చిన ఆయా ప్రైవేట్ కాలేజీలలో అడ్మిషన్లు తీసుకోవాల్సి వస్తుందని ఇది సిలబస్ లో గణనీయమైన తగ్గింపు వంటి (ఎన్ టి ఏ) విధానాల కారణంగా, మోదీ ప్రభుత్వం హయాంలో ఎన్ఎంసి ,ఎన్టిఏ సంయుక్తంగా వైద్య విద్యను ప్రైవేటీకరణించిన తీరు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం



మని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య రంగంలో రాష్ట్ర ఆధారిత ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని మార్చడం వల్ల అంతులేని అవినీతి జరిగిందన్న వాదన ఇప్పుడు నీట్, యుజిసికి సంబంధించిన కూడా ముందుకు వస్తుందని అన్నారు. ఈ ఘటనపై తక్షణ పారదర్శకంగా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డిమాండ్ చేస్తుందని అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేయాలని ఇప్పటివరకు ఈ స్కామ్ లన్నిటిని విచారించాలని వారి డిమాండ్ చేశారు. నీట్ ఫలితాలను రద్దుచేసి మరల నీట్ పరీక్షను నిష్పక్షపాతంగా నిర్వహించాలని వారి డిమాండ్ చేశారు.

# పనిచేసే వారికి ప్రజల మద్దతు మల్లన్న గెలుపుతో మరోసారి రుజువు

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్

నెక్కొండ జూన్ 8 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేసే నాయకులను ప్రజలు ఎప్పటికీ ఆదరిస్తారని, కెసిఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఘన విజయం సాధించడం తాజా నిదర్శనమని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్ అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపును పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించిన అనంతరం శివకుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగిస్తున్నదన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ నాయకత్వం పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటుందని పేర్కొన్నారు. మల్లన్న గెలుపుకై సహకరించిన గ్రాడ్యుయేట్ ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు మండల నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి ఈదునూరి సాయికృష్ణ రావుల తిరుపతిరెడ్డి రామారపు రాము వజ్రాల వెంకటరెడ్డి ఈదునూరి దిలీప్ తాల్లురి తిరుపతి రావుల నరసింహారెడ్డి వనం ఏకాంతం లైసెట్టి వినయ్ ఇటికాల సంజీవ వడ్డే సూర్యనారాయణ షేక్



యాకుబ్ రామారపు లింగయ్య పాషా కనపర్తి రమేష్ గట్ల వరుణ్ మోతే విక్కి హైపై సన్నీ ఎర్ర రాజు బెజ్జంకి శీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ భగవాన్ దాస్ జయంతి వేడుకలు

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు,సీపీఐ రాష్ట్ర,జిల్లా నాయకులు




హనుమకొండ , జూన్ 8, మేజర్ న్యూస్: సీపీఐ సీనియర్ నాయకులు, కార్మిక నేత బీఆర్ భగవాన్ దాస్ 94వ జయంతి వేడుకలు శనివారం హనుమకొండ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక అశోక జంక్షన్ లోని భగవాన్ దాస్ విగ్రహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషను ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ వరంగల్ నగరానికి నేడు త్రాగు నీరు వచ్చాయంటే కామ్రేడ్ బిఆర్ భగవాన్ దాస్ యొక్క పోరాటాల ఫలితమేనని అన్నారు. పేద ప్రజల సమస్యల పైన అనేక పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి బిఆర్ భగవాన్ దాస్ అని తెలిపారు. అనుక్షణం పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు, కాకతీయ కెనాల్ ద్వారా వరంగల్ పట్టణానికి త్రాగు నీరు అందించడంలో బిఆర్ భగవాన్




దాస్ కీలక పాత్ర పోషించిరాని వెల్లడించారు. బిఆర్ భగవాన్ దాస్ పోరాటాల స్ఫూర్తితో, ఆయన సహకారంతోనే రాజకీయాలలో తాను నిలదొక్కుకున్నానని పేర్కొన్నారు. తాను నమ్మిన సిద్ధాంతల కోసం చివరి శ్వాస వరకు కట్టుబడి ఉన్న వ్యక్తి బిఆర్ భగవాన్ దాస్ అని, అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ తాను చిన్ననాటనే భగవాన్ దాస్ మాటలకు ఆకర్షితుడినై, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగానని అన్నారు. ఆయన ఆశయాలను ముందు తరాలకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ తాము బీఆర్ భగవాన్ దాస్ రాజకీయ వారసులుగా ఆయన కోరుకున్న సమసమాజ నిర్మాణం కోసం కృషి చేస్తామని, ఆయన చూపిన బాటలోనే ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి,జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్,రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, డాక్టర్ బి. రాజ్ సిద్దార్థ,బీఆర్ అంబేద్కర్, జర్నలిస్ట్ యూనియన్ బిఆర్ లెనిన్,తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,కార్యదర్శి బొల్లారపు సదయ్య, మాజీ కార్పొరేటర్లు టి. విద్యాసాగర్,వీరగంటి రవీందర్,జోరిక రమేష్, సీపీఐ నాయకులు బుస్సా రవీందర్, ఎన్. రాజమౌళి,కొట్టెపాక రవి,జక్కు రాజు గౌడ్,వేల్పుల సారంగపాణి, కండె నర్సయ్య, ఏశబోయిన శ్రీనివాస్, సంజయ్,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి



ఆత్మకూరు జూన్ 8 సూర్య న్యూస్: ప్రమా దవశాత్తు బావిలో పడి యువరైతు మృత్యు వాత పడిన సంఘటన ఆత్మకూరు మండలం లో ని నీరుకుళ్ల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది పోలీసులు మృతుని బంధువుల కథనం ప్రకారం నీరుకుల్లా గ్రామానికి చెందిన బిట్ల ప్రేమ్ చందర్( 37 ) తన వ్యవసాయ బావి వద్ద శుక్రవారం సాయంత్రం గడ్డి మందు కొట్టేందుకు వెళ్లాడు. గడ్డి మందు  లో నీళ్లు పోసేందుకు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి నీళ్లు తోడుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడిపోయాడు. అక్కడే పని చేస్తున్న ప్రేమ్ చందర్ భార్య అనూష వెంటనే గమనించి చుట్టుపక్కల ఉన్న రైతుల సహాయంతో బావిలో వెతికించగా బావిలోని  బురద మట్టిలో కూరుకుపోయిన  ప్రేమ్చంద్ ఆచూకీ లభ్యం కాలేదు. శనివారం ఉదయం గ్రామానికి చెందిన సాధు కుమార్, హర్షం లక్ష్మీనారాయణలు బావిలోకి దిగి ప్రేమ్ చందర్ మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుని భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు పోలీసులు తెలిపారు.

## మాజీ సీఎం కేసీఅర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఉద్యమకారులు



కేసముద్రం, జూన్ 8, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ పోరాట యోధుడు,మాజీ సీఎం కేసీఆర్ ను శనివారం తెలంగాణ ఉద్యమ కారులు నల్ల కిరణ్ కుమార్,బండారు గోపి, వేల్పుల రేవంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మీ ఉద్యమ పోరాటం వల్లనే తెలంగాణ సాకారం అయ్యిందని, గెలుపు ఓటములతో సంబధం లేకుండా మీ వెనకే





పోరాడుతామని కేసీఅర్‌కు చెప్పినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా తాము కేసీఆర్ దీవెనలు, ఆశీర్వాదం పొందామని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## సఖీ కేంద్రం అధ్వర్యంలో అవగాహన

తాడ్వాయి జూన్ 09మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని  లింగాల గ్రామములో సఖి సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సఖి సెంటర్ కౌన్సిలర్ కల్పన,పార మెడికల్ స్టాఫ్ రాధా,కేస్ వర్కర్ మౌనిక,అసిస్టెంట్ కిరణ్  మాట్లాడుతూ  సఖీ కేంద్రం అందించే ఐదు రకాల సేవలు కౌన్సెలింగ్ సేవలు,న్యాయ సహాయం,పోలీస్ సహాయం,వైద్య సేవలు,తాత్కాలిక వసతి ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి మహిళల,బాలికల చట్టాలు గృహ హింస చట్టం, బాల్యవివాహాల చట్టం, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, తదితర చట్టాల గురించి  అవగాహన కల్పించారు. అత్యవసర సమయాలలో సంప్రదించాల్సిన హెల్ప్ లైన్ నెంబర్లు 181,100,1098,1930  కార్యక్రమంలో ఫీల్ అసిస్టెంట్ ప్రసాద్,మాజీ సర్పంచ్ ఉకేం మౌనిక , గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

